**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ),**

**కమిషనర్ కార్యాలయము, 5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం,**

**అమరావతి- 522237.**

**పత్రికా ప్రకటన**

**తేదీ: 07.11.2025**

**ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి రూ.7,500 కోట్ల ఆర్థిక సహకారం**


ప్రజారాజధాని అమరావతి అభివృద్ధి పనులు శరవేగంగా జరిగేలా "నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్(NaBFID) సంస్థ" రూ.7,500 కోట్ల రుణాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ(ఏపి సిఆర్డిఏ)కు మంజూరు చేసింది. ఈ రుణం ద్వారా రాజధాని నగరంలోని ముఖ్యమైన నిర్మాణ పనులు వేగవంతం కానున్నాయి.

రుణం మంజూరుకు సంబంధించిన పత్రాలను శుక్రవారం అమరావతిలో నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్(NaBFID) డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సామ్యూల్ జోసెఫ్, NaBFID బ్యాంకు అందించే రుణాలు & ప్రాజెక్ట్ ఫైనాన్స్ విభాగ వైస్ ప్రెసిడెంట్ కె.దినేష్‌లు..ఏపి సిఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు ఐఏఎస్ గారికి అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, మంత్రివర్యులు డా.పొంగూరు నారాయణ గారు పాల్గొన్నారు. అమరావతి నిర్మాణానికి లభించిన ఈ యొక్క ఆర్థిక సహకారం ద్వారా రాజధాని నిర్మాణ అభివృద్ధి పనులు వేగంగా జరగనున్నాయి. ప్రజారాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దడంలో NaBFID అందజేసిన ఆర్థిక సహకారం ముఖ్యమైనదిగా పరిగణించబడుతోంది.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపి సిఆర్డిఏ.**

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!



# రాజధాని నిర్మాణానికి రూ.7,500 కోట్ల రుణం

**అమరావతి పనులు ఇక వేగవంతం**

## సీఎం సమక్షంలో రుణ మంజూరు పత్రాన్ని అందజేసిన నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్

**అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి:** ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక అడుగు పడింది. రాజధాని అభివృద్ధి పనులు శరవేగంగా జరిగేలా నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ సంస్థ రూ.7,500 కోట్ల రుణాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (ఏపీ సీఆర్డీఏ)కు మంజూరు చేసింది. ఈ రుణం ద్వారా రాజధాని నగరంలోని ముఖ్యమైన నిర్మాణ పనులు వేగవంతం కానున్నాయి. రుణం మంజూరుకు సంబంధించిన పత్రాలను శుక్రవారం అమరావతిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు సమక్షంలో నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సామ్యూల్ జోసెఫ్, ప్రాజెక్ట్ ఫైనాన్స్ వైస్ ప్రెసిడెంట్ కె.దినేష్ రుణ మంజూరు పత్రాన్ని ఏపీ సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబుకు అందజేశారు. అమరావతి నిర్మాణానికి లభించిన ఈ ఆర్థిక సహకారంతో రాజధాని నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి డా. పి.నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# CRDA gets ₹7500 cr from NaBFID for infra works

Srikanth.Aluri
@timesofindia.com

**Vijayawada:** Capital Amaravati projects received a funds boost as the National Bank for Financing Infrastructure and Development (NaBFID) sanctioned a loan of Rs 7,500 crore to the Andhra Pradesh Capital Region Development Authority (APCRDA). This financial support is likely to accelerate major construction and infrastructure projects in the capital city.

Documents related to the loan sanction were formally handed over during a program held in Amaravati on Friday. The deputy managing director of NaBFID Samuel Joseph and vice-president for loans and project finance K Dinesh gave the sanctioning letters to the commissioner of CRDA K Kanna Babu on Friday.

Earlier, the CRDA authority meeting chaired by chief minister N Chandrababu Naidu approved the proposal for a loan from NaBFID. The financial assistance extended for Amaravati's construction is expected to significantly speed up the development of the capital city. The minister for municipal administration and urban development (MAUD), P Narayana, announced that the infrastructure works in the capital villages will begin from Nov 21.